క్లుప్తంగా

టెండర్ ఓటు వేసిన మహిళ



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): గోపాల్‌పేటలోని పోలింగ్ కేంద్రం– 219లో గురువారం జరిగిన ఎన్నికలలో ఓ ముస్లిం మహిళ టెండర్ ఓటు ద్వారా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. గోపాల్‌పేటకు చెందిన మహమ్మద్ శాజియా బేగం ఓటు వేసేందుకు గ్రామంలోని హైస్కూల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రానికి వచ్చారు. కాగా అప్పటికే తన ఓటును ఇతరులు వేశారని అధికారులు చెప్పడంతో ఆమె అవాక్కయ్యారు. దీంతో స్థానికుల సహాయంతో టెండర్ ఓటు వేసి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

స్లిప్పులు లేక ఓటర్లకు ఇబ్బందులు



తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండలంలోని వివిధ గ్రామాలలో ఓటర్లకు స్లిప్పులు రాక అనేక ఇబ్బందులకు గురయ్యారు. బూత్ లెవల్ ఆఫీసర్లు గ్రామాలలో ప్రతి ఇంటిలో స్లిప్పులు ఇవ్వలేదని ఓటర్లు చెబుతున్నారు. ఓటువేయడానికి పోలింగ్ బూతులలోకి ఓటర్లు వచ్చినప్పటికి వారికి స్లిప్పులను సరిగా సరఫరా చేయలేదు. కొంతమంది ఓటర్లకు ఐడెండిటీ కార్డులు ఉన్నప్పటికి ఓటరు లిస్టులో పేర్లు లేకపోవడంతో ఓట్లు వేయలేదు. మండలంలోని 32 బూత్‌లలో మిషన్‌లు మొదట మొరాయించడంతో ఆఫీసర్లు అనేక ఇబ్బందులకు గుయ్యారు. దీంతో ఓటర్లు గంటల తరబడి క్యూలో నిలుచున్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డి పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ మన్నె ప్రభాకర్ గురువారం పరిశీలించారు. పట్టణంలోని జెడ్పీ బాలికల పాఠశాల, మున్సిపాలిటీలోని పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఏఆర్వో సురేష్, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ తదితరులున్నారు.

ఎన్నికల ఎఫెక్ట్..



కామారెడ్డి టౌన్: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా కేంద్రంలో గురువారం అంగడి బజార్‌లోని వారాంతపు సంత సాగలేదు. అలాగే నిత్యం వ్యాపారాలతో జనాలతో రద్దీగా ఉండే సుభాష్‌రోడ్, జేపీఎన్‌రోడ్, సిరిసిల్లారోడ్, స్టేషన్‌రోడ్, కొత్తబస్టాండ్‌రోడ్‌లు నిర్మానుష్యంగా మారాయి.

పోలింగ్ కేంద్రాల్లో వైద్య శిబిరాలు



మోర్తాడ్(బాల్కొండ): ఓటు వేసేందుకు వచ్చిన వారు అస్వస్థతకు గురైతే వారికి వెంటనే వైద్య చికిత్స అందించేందుకు పోలింగ్ కేంద్రాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. జిల్లాలోని 1,549 పోలింగ్ బూత్‌లలో ఆశా వర్కర్లు, ఏఎన్‌ఎంలు, రెండో ఏఎన్‌ఎంలతో వైద్యారోగ్య శాఖ శిబిరాలను ఏర్పాటు చేసి అవసరమైన మందులను సైతం అందుబాటులో ఉంచింది. ఆశా వర్కర్లు, వైద్య సిబ్బందికి టీఏ, డీఏ చెల్లిస్తారో లేదో అనే విషయంపై సందిగ్ధత నెలకొంది. ఎన్నికల అధికారులు దీనిపై స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

ఓట్లు గల్లంతు

డొంకేశ్వర్(ఆర్మూర్): డొంకేశ్వర్ మండలంలోని పలు గ్రామాల్లో ఓట్లు గల్లంతయ్యాయి. అన్నారం గ్రామానికి చెందిన అట్టోలి ప్రియాంకకు ఇటీవల ఓటు హక్కు వచ్చింది. అయితే, ఓటరు కార్డుపై అన్నారం గ్రామం చిరునామా ఉన్నప్పటికీ గ్రామానికి సంబంధించిన జాబితాలో పేరు లేదు. దీంతో ఆందోళనకు గురైన ప్రియాంక తన ఓటు ఎక్కడుందోనని ఆరాతీసి నందిపేట్ మండల కేంద్రంలో ఉన్నట్లు గుర్తించింది. వెంటనే 14 కిలోమీటర్లు ప్రయాణం చేసి నందిపేట్‌లో తన ఓటు హక్కును వినియోగించుకుంది. అదే విధంగా డొంకేశ్వర్‌కు సంబంధించిన కొంతమంది ఓటర్ల పేర్లు నడ్కుడలో, నడ్కుడకు చెందిన వారి పేర్లు డొంకేశ్వర్ ఓటరు జాబితాలో నమోదయ్యాయి. అలాగే చిన్నయానం ఓటర్ల పేర్లు గాదేపల్లి పోలింగ్ స్టేషన్‌లో కాకుండా సిర్పూర్‌లో నమోదుకావడంతో ఓటర్లు ఇబ్బందులు పడ్డారు.

ఓటుకు పోటెత్తిన జనం

- ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు
- ఉత్సాహం చూపిన మొదటిసారి ఓటు వచ్చిన యువతీయువకులు



కామారెడ్డిలో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు పోలింగ్ బూత్‌లకు జనం పోటెత్తారు. గురువారం ఉదయం నుంచే ఓటర్లు బారులు తీరారు. ఉదయం 7 గంటలకు ముందే పోలింగ్ బూత్‌ల వద్దకు చేరుకున్నారు. సాయంత్రం ఐదు గంటలు దాటినా చాలా చోట్ల క్యూలో ప్రజలు ఉండటంతో ఓటింగ్ కొనసాగించారు. సాధారణ ప్రజలతో పాటు జిల్లాకు చెందిన ప్రముఖులు కూడా ఓటు వేసి దాని ప్రాధాన్యతను చూపారు. వృద్ధులు, మహిళలు, యువతీయువకులు ఉత్సాహంగా తరలివచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. చెదురుమదురు ఘటనలు మినహా అన్నిచోట్ల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. కొన్ని చోట్ల ఈవీఎంలు మొరాయించడంతో పోలింగ్ కాస్త ఆలస్యమైంది. –సాక్షి నెట్‌వర్క్



ఓటు వేసిన బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబొద్దీన్



సిర్పూర్‌లో క్యూలో ఎంపీ బీబీ పాటిల్



కామారెడ్డిలో క్యూలో వెంకటరమణారెడ్డి



బిచ్కుందలో ..బీజేపీ అభ్యర్థి అరుణతార



ఓటు వేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ నిట్టు జాహ్నవి



టీఎస్‌పీఎస్సీ మెంబర్ సుమిత్రానంద

వైద్య విద్యార్థి రచన



బీబీపేటలో 72వ నెంబర్ బూత్‌లో ఈవీఎం మొరాయించడంతో పరిష్కరిస్తున్న సిబ్బంది



కామారెడ్డిలో ఓటు వేసిన ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు



జిల్లా కేంద్రంలో గేటుకు తాళం వేస్తున్న సిబ్బంది



జిల్లా కేంద్రంలో ఓటు వేసిన హిజ్రాలు

పెద్దకొడప్‌గల్ మోడల్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న రిటర్నింగ్ అధికారి మను చౌదరి

పెద్దకొడప్‌గల్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు ఎస్పీ నరసింహా రెడ్డి

ఫుడ్ కమిషన్ మాజీ చైర్మన్ తిర్మల్‌రెడ్డి దంపతులు



పోచారం గ్రామంలో ఓటేసిన డీసీసీబీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి



పిట్లంలో.. జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ సుజాత



నస్రుల్లాబాద్‌లో..



బీబీపేటలో ఓటేసిన జైళ్ల శాఖ డీజీపీ శ్రీనివాస్



హన్మాజీపేట్‌లో పోలింగ్ కేంద్రం బయట మద్దతుదారులతో డీసీసీబీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి



దామరంచలో పోలింగ్ సరళిపై కార్యకర్తలతో చర్చిస్తున్న కాంగ్రెస్ నేత కాసుల బాలరాజు



వదల్‌పర్తిలో సమయం ముగియడంతో వరుసలో ఉన్న ఓటర్లకు టోకెన్లు ఇస్తున్న సిబ్బంది



చిన్నమల్లారెడ్డిలో ..



అక్కంపల్లిలో పరిసరాలను పరిశీలిస్తున్న సీఏఆర్‌ఎఫ్ ఉన్నతాధికారులు



గాంధారిలో..

తాడ్వాయిలో బారులు తీరిన ఓటర్లు

దోమకొండలో..

రెడ్డిపేటలో..



తాడ్వాయిలో..



మద్నూర్ బాలుర పాఠశాలలో..



అయిలాపూర్‌లో పోలింగ్ కేంద్రంలో..



కోనాపూర్‌లో..



తాడ్వాయిలో.. దివ్యాంగురాలు, గ్రామస్తులు



చిన్నమల్లారెడ్డిలో చంటి బిడ్డతో..

మరుగుజ్జు సాయిలు

తిమ్మక్‌పల్లిలో వికలాంగుడు

దోమకొండలో 95ఏళ్ల వృద్ధురాలు

ఆరేడ్‌లో వీల్‌చైర్‌పై.. దివ్యాంగురాలు

మత్తమాలలో ఆధార్ కార్డులు చూపుతున్న ఓటర్లు

గోలిలింగాలలో పోలింగ్ ముగియడంతో ఈవీఎంలను తీసుకెళ్తున్న సిబ్బంది

కొత్త ఓటర్ల ఉత్సాహం



భిక్కనూరులో.. శశాంక్, వైష్ణవి

భిక్కనూరులో ..



నిజాంసాగర్‌లో..



కామారెడ్డిలో..



పిట్లం : అమూల్య

బండాపల్లి : వర్తిక రెడ్డి



నిజాంసాగర్‌లో..

ఓటింగ్ శాతం పెంచడానికి ఆసక్తి చూపని నాయకులు

మద్యం, డబ్బులు కావాలని పలువురి డిమాండ్



కామారెడ్డి అర్బన్: శాసనసభ ఎన్నికల్లో యువతీ యువకులు ఆసక్తిగా పోలింగ్‌లో పాల్గొన్నారు. కామారెడ్డి పట్టణ పరిధిలోని గ్రామాల్లో చాలా మంది ఓటర్లు తమకు బూత్ లెవల్ అధికారులు చీటీలు పంపిణీ చేయలేదని ఆరోపించారు. ఎన్నికల అధికారులు విస్తృతంగా ప్రచారం చేసినా అనేక మంది ఓటింగ్‌కు దూరం అయ్యారు. ఆయా పార్టీల నాయకులు ఎందుకో చీటీల పంపిణీకి ఆసక్తి చూపలేదని అంటున్నారు. అనేక మంది ఓట్లు గల్లంతయ్యాయి. ఒక ఇంట్లో నాలుగు ఓట్లు ఉంటే ఓట్లు జబ్లింగ్ అయ్యాయి. వేర్వేరు చోట్ల బూత్‌లో ఓటు వేయాల్సి వచ్చింది. అధికార బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు సైతం పోలింగ్ శాతం పెంచడానికి ఆసక్తి చూపలేదు. ఇళ్ల నుంచి ఓటర్లను తీసుకురావడం సమస్యగా మారిందని అంటున్నారు. చాలా మంది ఓటర్లు ఓటు వేయడానికి డబ్బులు డిమాండ్ చేయడంతో ముఖం చాటేశారు. సీఎం కేసీఆర్ పోటీలో ఉండడంతో కొన్ని ఎంపిక చేసిన ప్రాంతాల్లోనే డబ్బులు, మద్యం పంపిణీ చేశారు. దీంతో మిగతా వారు సైతం గురువారం ఉదయం తమకు ఓటు డబ్బులు, మద్యం కావాలని డిమాండ్ చేశారు. డబ్బులు ఇవ్వకుంటే ఓటు వేయమని స్పష్టం చేయడంతో బీఆర్‌ఎస్‌తో పాటు కాంగ్రెస్, బీజేపీ సైతం పట్టించుకోలేదు. మీ ఇష్టం ఉంటే ఓటు వేయండి లేకుంటే లేదని స్పష్టం చేశారు. వార్డు మెంబర్, కౌన్సిలర్లు, సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో చూపినట్లు ఈ ఎన్నికల్లో ఓటు వేయించడానికి స్థానిక నాయకులు ఆసక్తి చూపలేదు.

మూడు చోట్ల మొరాయించిన ఈవీఎంలు

భిక్కనూరు: మండల కేంద్రంతో ఒక గ్రామంలో ఈవీఎంలు మొరాయించాయి. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలోని పోలింగ్ బూత్–134, 140లలో ఈవీఎంలు, భాగిర్తిపల్లి గ్రామంలోనీ ఈవీఎంలు మొరాయించాయి. 140 పోలింగ్ బూత్‌లోని ఈవీఎం ఉదయం 11 గంటలకు మొరాయించడంతో అధికారులు మరో ఈవీఎంను సిద్ధం చేసేవరకు 12 గంటలైంది. దానికి కూడ సరైన టైమ్ సెట్టింగ్ కపోవడంతో మరో ఈవీఎంను తెప్పించేవరకు సరిగ్గా ఒంటి గంట దాటింది. దీంతో రెండు గంటల పాటు ఓటర్లు క్యూలైన్‌లలో నిల్చొని ఈవీఎం వచ్చిన తర్వాత ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే భాగిర్తిపల్లిలోని ఈవీఎం కూడా గంట మొరాయించింది.

ఎల్లారెడ్డిలో 74.7 శాతం పోలింగ్

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి నియోజకవర్గంలో గురువారం సాయంత్రం 5 గంటల వరకు జరిగిన సాధారణ ఎన్నికలలో 74.7 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎల్లారెడ్డి రిటర్నింగ్ అధికారి మన్నె ప్రభాకర్ తెలిపారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రశాంతంగా ప్రారంభం కాగా 9 గంటల వరకు 11.02 శాతం, 11 గంటల వరకు 25.24 శాతం, మధ్యాహ్నం 1 గంట వరకు 45.61 శాతం, మధ్యాహ్నం 3 గంటల వరకు 62.7 శాతం, సాయంత్రం 5 గంటల వరకు 74.7 శాతం పోలింగ్ నమోదైనట్లు ఆయన తెలిపారు. సాయంత్రం 5 గంటల తరువాత కొన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు ఓటు వేసేందుకు బారులు తీరి ఉన్నారని అన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కామారెడ్డి & ఎల్లారెడ్డి
96034 62494
99122 20764
Office mail : nzbadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
బాన్సువాడ: యం. మధుసూదన్ : 9951027699
ఎల్లారెడ్డి: డి. యల్. ఎన్. గౌడ్ : 6300453108
కామారెడ్డి : కె. రాజు : 9949699861
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899